# కృష్ణాజలాల్లో రాష్ట్రానికి అన్యాయం జరగనివ్వం

హైదరాబాద్:అమృత్ తెలంగాణ:కృష్ణా జలాల విషయమై ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులను రక్షించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల కేటాయింపు వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాఖలు చేసిన పిటిషన్ రిట్ పిటిషన్ 1230/2023 గురువారం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. ఈ నేపథ్యంలో మంత్రి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, న్యాయవాదులతో కలిసి విచారణకు స్వయంగా హాజరయ్యారు. అనంతరం మంత్రి మట్లాడుతూ కోర్టు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసిందనీ, ఈ నెల 25 వరకు అన్ని వాదనలపై ప్రాథమిక సమాచారాన్ని సమర్పించాలని సూచించిందని తెలిపారు. కావున ఈ నెల 19-21 వరకు జరగాల్సిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ యధాతధంగా ఉంటుందని ఆయన తెలిపారు.


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


# గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ:రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖ ఐటీ సంస్థ గూగుల్‌తో ఒప్పందం చేసుకుంది. ప్రధానంగా వ్యవసాయం, సుస్థిరాభివృద్ధి, పరిపాలన, రవాణా, విద్య తదితర కీలక రంగాల్లో ఏఐ ఆధారిత సేవలు, పరిష్కారాలు అమలు చేయాలని లక్ష్యంగా ఎంచుకుంది. దీంతో భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా డిజిటల్ నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సన్నద్ధం చేసేందుకు వ్యూహాత్మక సహకారం అందించనుంది. హైదరాబాద్‌లోని టీ హబ్‌లో గురువారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గూగుల్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ఆ సంస్థ రైతులకు వ్యవసాయ సంబంధిత ఏఐ ఆధారిత పరిష్కారాలు అందించనుంది. రవాణా సదుపాయాలను మెరుగుపరిచే డేటా ఇంటిగ్రేషన్ సదుపాయాల కల్పనలోనూ భాగస్వామ్యం పంచుకుంటుంది.


సంపుటి: 01 సంచిక : 143. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.14.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ గచ్చీబౌలిలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన కొత్త క్యాంపస్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు.

## లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో నిర్మించిన ఈ భవనంలో 2,500 మంది ఉద్యోగులు పనిచేయడానికి వీలుంది.









అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి ముఖ్యమంత్రి గారు కొత్త భవనం ప్రారంభించగా, ఇదే సందర్భంగా మైక్రోసాఫ్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏఐ సిటీలో మైక్రోసాఫ్ట్ సరికొత్త ఏఐ సెంటర్ ను ఏర్పాటు చేస్తుంది. అలాగే, ఏఐ రంగంలో కొత్తగా రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. హైదరాబాద్ AI City లో ఏఐ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో శిక్షణను అందించేందుకు మూడు కొత్త కార్యక్రమాలను మైక్రోసాఫ్ట్ చేపడుతుంది. అడ్వాంటేజ్ తెలంగాణ (ADVANTA(I)GE TELANGANA) కార్యక్రమం కింద రాష్ట్రంలోని 500 ప్రభుత్వ పాఠశాలల్లో AI కోర్సును పరిచయం చేసేందుకు మైక్రోసాఫ్ట్ AI ఫౌండేషన్స్ అకాడమీ ప్రారంభిస్తుంది. దీని ద్వారా దాదాపు 50 వేల మందికి విద్యార్థులకు శిక్షణనిస్తుంది. AI – ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. రాష్ట్రమంతటా 20,000 మంది పరిశ్రమల నిపుణులకు నైపుణ్యాలను మెరుగుపరిచే శిక్షణనిస్తుంది. AI-CoE ని ఏర్పాటు చేసి AI-గవర్న్ ఇనిషియేటివ్ పేరుతో రాష్ట్రంలోని దాదాపు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు AI, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాలలో శిక్షణ ఇస్తుంది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ AI డేటా సెంటర్లలో తన పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. రాబోయే సంవత్సరాల్లో వీటికి అదనంగా రూ. 15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది భవిష్యత్తు అంతా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వైపు పయనిస్తున్న సందర్భంలో హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ కొత్త ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడం అందరికీ గర్వకారణమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అన్నారు. ఈ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించడమే కాకుండా మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పారు మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల గారు గత జనవరిలో హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి గారు జరిపిన చర్చల ఫలితంగా తాజా ఎంఓయూ కుదిరింది. దీని ప్రకారం ప్రభుత్వ IT మరియు క్లౌడ్ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి, AI ద్వారా సేవలను విస్తృతం చేయడంలో మైక్రోసాఫ్ట్ పనిచేస్తుంది "మైక్రోసాఫ్ట్‌కు నాయకత్వానికి అభినందనలు. హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌కు మధ్య విడదీయలేని సుదీర్ఘ అనుబంధం ఉంది. హైదరాబాద్‌లో కొత్త ఫెసిలిటీని ప్రారంభించడం మనందరికీ గర్వకారణం. హైదరాబాద్‌తో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుంది హైదరాబాద్ నేడు ప్రపంచంలోనే టెక్నాలజీ పవర్ హౌస్‌గా, సరికొత్త ఆవిష్కరణలకు, ప్రపంచ ప్రతిభను ఆకర్షించే నగరంగా మారింది. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉంటుంది. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ నాయకత్వానికి ధన్యవాదాలు. మైక్రోసాఫ్ట్ నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుంది" అని ముఖ్యమంత్రి గారు అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు గారితో పాటు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ గారు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ గారు, మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ కుమార్ గారు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందని, ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని విపక్షాలు చేస్తున్న విమర్శలపై ఆమె స్పందించారు. రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సరైన ప్రాధాన్యత దక్కిందని ఆమె అన్నారు. బడ్జెట్‌లో బీహార్‌తో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారనడం సరికాదని ఆమె అన్నారు. తెలంగాణకు కూడా నిధులు ఇచ్చామని తెలిపారు. తెలంగాణకు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఇచ్చామని ఆమె వెల్లడించారు. దివంగత ఇందిరా గాంధీ తెలంగాణలోని మెదక్ నుండి పోటీ చేసి గెలిచారని, కానీ అక్కడ రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేసింది ప్రధాని నరేంద్రమోడీ అని ఆమె అన్నారు. సమ్మక్క సారక్క, రామగుండం ప్లాంట్, పసుపు బోర్డు తెలంగాణకు ప్రాధాన్యతాంశాలని ఆమె పేర్కొన్నారు. పసుపు బోర్డును ఇచ్చింది ప్రధాని మోడీయే అని ఆమె అన్నారు.

# ఓఆర్ఆర్ లోపల సదుపాయాల కల్పనకు ప్రణాళిక




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న కోర్ అర్బన్ ఏరియాను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు, నగరవాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన డ్రోన్ సర్వేను కోర్ అర్బన్ ఏరియా మొత్తం నిర్వహించాలని అధికారులకు సూచించారు. నగరంలో గృహాలు, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, మురుగునీటి వ్యవస్థకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని కోరారు. తద్వారా నగరంలో నివాస ప్రాంతాలకు మౌలిక సదుపాయాల విషయంలో అవసరాలకు తగిన విధంగా ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేసే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైతే గూగుల్ సాంకేతిక సహకారాన్ని తీసుకుని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చెరువుల పునరుద్ధరణ, నాలాల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రధానమైన ఏడు కూడళ్లలో ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేపట్టేందుకు సీఎం గ్రీన్ సిగల్ ఇచ్చారు. త్వరలోనే వీటికి టెండర్ల ను పిలువాలని ఆదేశించారు. భూసేకరణ, ఇతర పనులను పూర్తి చేసి వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని అధికారులకు సీఎం సూచించారు.

# వక్ఫ్ బిల్లుపై రగడ




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: వక్ఫ్ సవరణ బిల్లుపై నివేదికకు పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య మూజు వాణి ఓటుతో ఆమోదం లభించింది. గురువారం లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నో త్తరాలు నిర్వహిం చేందుకు ప్రయత్నించారు. సభ ప్రారంభ మైన నాలుగు నిమిషా ల్లోనే వక్ఫ్ బిల్లుపై జేపీసీ రిపోర్టులో ప్రతిపక్షాల నోట్‌లను చేర్చ లేదంటూ ప్రతిపక్షాలు ఆం దోళన చేపట్టాయి. తీవ్ర గందర గోళం నెలకొనడంతో మధ్యా హ్నం 2 గంటల వరకు సభను వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమవ్వగానే 'వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై అధ్యయన నివేదికను సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చైర్మెన్ జగదాంబికా పాల్ ప్రవేశపెట్టారు. తమ అసమ్మతిని నివేదికలో జత చేయలేదని, అది వాస్తవమైన నివేదిక కాదని, కేవలం బీజేపీ, మిత్ర పక్షాల నివేదిక మాత్రమేనని ప్రతిపక్ష నేతలు విమర్శిస్తూ ఆందోళనకు దిగారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి నోట్‌లను నివేదికకు జత చేయడంలో తమ పార్టీకి అభ్యంతరమేమీ లేదని ప్రకటించారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్ష సభ్యులిచ్చిన అసమ్మతి నోట్‌లను జేపీసీ నివేదికకు జత చేయాలని సూచించారు. అనంతరం లోక్‌సభను మార్చి 10 (సోమవారం)కి వాయిదా వేశారు.

రాజ్యసభలోనూ ఇదే వివాదం

రాజ్యసభ ప్రారంభం కాగానే బిల్లుపై నివేదికను రాజ్యసభ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి సభలో ప్రవేశపెట్టారు. నివేదికలో తమ అసమ్మతి నోట్‌లను తొలగించారంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దీంతో సభను చైర్మెన్ జగదీప్ ధన్కర్ 20 నిమిషాలు వాయిదా వేశారు. అనంతరం సభ కార్యకలాపాలు ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాలు నిరసనను కొనసాగించాయి. వారి నిరసనల మధ్యే నివేదిక రాజ్యసభ ఆమోదం పొందింది. దీంతో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.రాజ్యసభలో జేపీసీ నివేదికపై ప్రతిపక్షాల ప్రశ్నలకు కిరణ్ రిజిజు సమాధానమిచ్చారు. తన మంత్రిత్వ శాఖ సభ్యులు జేపీసీ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యారని, ప్రతిపక్షాలు నివేదికను చదివి, ఆపై స్పందించాలని కోరారు. ప్రశ్నలు లేవనెత్తే వారు కూడా జేపీసీ సభ్యులేనన్నారు. అన్ని అసమ్మతి నోట్‌లను నివేదికలో జతచేశామని, నియమాలు ఉల్లంఘించకుండా నివేదికను సభలో పూర్తిగా ప్రవేశపెట్టినట్టు తెలిపారు.

ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ వక్ఫ్ బిల్లుపై సభలో ప్రవేశపెట్టిన జేపీసీ నివేదికను ప్రతిపక్షం అంగీకరించబోదని, ఏ పార్టీ అభిప్రాయాన్నీ పరిగణనలోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. చర్చ కోసం బిల్లును వెనక్కి పంపాలని చైర్మెన్‌ను అభ్యర్థించారు. సభ్యుల అసమ్మతి నివేదిక లేకుండానే జేపీసీ వక్ఫ్ (సవరణ) బిల్లు తుది నివేదికను సమర్పించారన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, అలాంటి నకిలీ నివేదికలను ఎప్పటికీ అంగీకరించబోమని స్పష్టం చేశారు..డీఎంకే ఎంపీ, వక్ఫ్ జేపీసీ సభ్యుడు మహ్మద్ అబ్దుల్లా మాట్లాడుతూ విధివిధానాలు పక్కకు పెట్టి అన్ని సమావేశాలు హడావుడిగా నిర్వహించారన్నారు. ప్రతిపక్షాల సవరణల్లో ఒక్కటి కూడా ఆమోదించలేదని తెలిపారు. జేఎంఎం ఎంపీ మహువా మాంఝీ మాట్లాడుతూ జేపీసీ పక్షపాతంతో వ్యవహరించిందని విమర్శించారు. ప్రభుత్వం వక్ఫ్ భూములపై కన్నేసిందని, ఇదిలాగే కొనసాగితే అన్య మతాల ఆస్తులను సైతం లాగేసుకునే ప్రమాదం ఉందని ఆరోపించారు. ఈ నివేదికకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ వాకౌట్ చేసిందని తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదికను పునఃపరిశీలించి, దానిని నిలిపివేయాలని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు ఇచ్చిన అన్ని సూచనలు తిరస్కరించి, అధికార పార్టీ సూచనలు అంగీకరిస్తే జేపీసీ వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. ఎస్‌పీ ఎంపీ డింపుల్ యాదవ్ మాట్లాడుతూ ఈ నివేదికకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉన్నాయన్నారు.

లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు

ఆదాయ పన్ను 2025 బిల్లును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. ఆ బిల్లును హౌజ్ కమిటీకి సిఫారసు చేయాలని ఆమె స్పీకర్ ఓం బిర్లాను కోరారు. కొత్త ఆదాయ పన్ను బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించి నప్పటికీ మూజువాణి ఓటుతో ఆమోదించారు. సెలెక్ట్ కమిటీకి ఆదాయ పన్ను ముసాయిదా తీర్మా నాన్ని రిఫర్ చేయాలని మంత్రి సీతారామన్ కోరారు. చాలా సరళమైన రీతిలో పన్ను బిల్లు రూపొందించినట్టు, వచ్చే సెషన్ తొలి రోజున ఆ సెలెక్ట్ కమిటీ కొత్త బిల్లుపై నివేదికను ఇవ్వనున్నట్టు మంత్రి వెల్లడించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు మునుపటి బిల్లు కంటే చాలా క్లిష్టంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ అన్నారు.

ముగిసిన తొలి విడత బడ్జెట్ సమావేశాలు

కేంద్రబడ్జెట్..2025ను మోడీ సర్కార్ ఆమోదించుకున్నది. గురువారంతో తొలివిడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. రెండోవిడత బడ్జెట్ సమావేశాలు మార్చి 10 నుంచి ప్రారంభం కానున్నాయి.

# క్షయ వ్యాధి నియంత్రణకు కృషి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: క్షయ వ్యాధి విస్తరించకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఎనిమిది ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులతో వ్యాధిగ్రస్తులకు చికిత్సా కాలంలో న్యూట్రిషన్ కిట్స్‌ను ఉచితంగా అందిస్తున్నాయని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయా కంపెనీల ప్రతినిధులకు మంత్రి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఉచితంగా మందులు, ప్రతి నెలా చికిత్స కోసం రూ.1,000 నగదు అందజేస్తున్నట్టు తెలిపారు. ఆ వ్యాధి నిర్మూలనకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను, యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. వంద రోజుల పాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో ఉధతంగా కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు. న్యూట్రిషన్ ఫుడ్‌ను అందిస్తున్న కార్పొరేట్ ఫార్మా కంపెనీలైనా ఆరాజన్ ఫౌండేషన్, ఆప్టిమస్ డ్రగ్స్, బయోలాజికల్-ఈ, గ్లాండ్ ఫార్మా, మెట్రో కెమ్, నాట్కో ఫార్మా, గ్రాన్యూల్స్, సన్ ఫార్మాసిటికల్ కంపెనీలను మంత్రి అభినందించారు. ఆ కంపెనీలు రూ.2.80 కోట్ల విలువైన ఫుడ్ బాస్కెట్ (కిట్స్)ను అందిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో (9 జిల్లాలు) 100 రోజులపాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన, యాక్టివ్కేస్ ఫైండింగ్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డి, టీబీ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో కోడిగుడ్ల కొరత..



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:అమెరికాలో కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇటీవల వీటి ధరలు 15శాతం పెరగ్గా.. ఈ ఏడాదిలో మరో 20శాతం పెరిగే అవకాశాలున్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా వీటి లభ్యత భారీగా తగ్గడమే ఇందుకు కారణం. అనేక స్టోర్లలో 'లిమిటెడ్ స్టాక్' బోర్డులే కనిపిస్తుండగా.. కొన్ని చోట్ల 'నో ఎగ్స్' బోర్డులు దర్శనమిస్తుండటం గమనార్హం. దీంతో గుడ్ల విక్రయంపై పరిమితి విధిస్తున్న స్టోర్లు ఒక్కరికి గరిష్ఠంగా రెండు, మూడు ట్రేలు మాత్రమే ఇస్తున్నాయి. అమెరికాలో కొంతకాలంగా బర్డ్ ఫ్లూ వ్యాప్తి పెరిగింది. దీంతో గతేడాది ఒక్క డిసెంబర్‌లోనే సుమారు 2.3కోట్ల కోళ్లను వధించినట్లు అమెరికా వ్యవసాయశాఖ గణాంకాలు పేర్కొన్నారు. ఒహాయో, మిస్సోరీలలో దీని ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అమెరికా లేబర్ బ్యూరో లెక్కల ప్రకారం.. గతేడాది జనవరిలో డజను కోడిగుడ్ల ధర 2.52డాలర్లుగా ఉండగా.. డిసెంబర్ నాటికి అది 4.15లకు పెరగగా, ఇప్పుడది 7.34 డాలర్లుకు చేరింది. రానున్న రోజుల్లోనూ మరింత ప్రియమయ్యే సూచనలు కనిపిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కాలి బూడద అయిన శనగ పంట..

## గిట్టని వారు మద్యం సేవించి నిప్పు అంటించినట్లు ఆనవాళ్లు....

## సంఘటన స్థలంలో మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.....

## చేతికి వచ్చిన పంట బూడిద కావడంతో రోధిస్తున్న రైతు కుటుంబం-.... ఓదార్చిన గ్రామస్తులు..



భగభగమంటూ కాలిపోతున్న చేతికొచ్చిన శనగ పంట



కాలి బూడిద అయినా శనగ పంట



నిరుపేద రైతుకు ఆర్థిక సహాయం అందించాలంటూ కుబీర్ మండల తహసీల్దార్ అశోక్ గారికి వినతి పత్రం అందజేస్తూ



వ్యవసాయ భూమిలోకి వెళ్లి రైతుకు వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పండరి

నిర్మల్ జిల్లా కుబీర్ ఫిబ్రవరి 13 అమృత్ తెలంగాణ కుబీర్ గ్రామంలోని ఆకం బోజన్న, అనే వ్యవసాయ రైతు మూడు ఎకరాల భూమి 60 వేల రూపాయలకు కౌలుకు తీసుకొని రబి శనగ పంట వేయగా గత మూడు రోజుల నుండి కోత కోసి బుధవారం నాడు సాయంత్రం ఐదు గంటల వరకు ఒక దగ్గర కుప్పచేసి ఇంటికి వెళ్ళిపోగా, కుప్ప కాలిపోతున్న దృశ్యాన్ని గ్రామస్తులు గమనించి రైతుకు సమాచారం అందించగా రైతు కుటుంబం అక్కడికి వెళ్లే చూసేసరికి శనగ కుప్ప పూర్తిగా దగ్ధమైన పంటను చూసి, వారి అర్ధనాదాలు ఆకాశాన్ని అంటయి వారి రోదన చూసిన గ్రామస్తులు కంటతడి పెట్టారు. చేతికొచ్చిన పంట పూర్తిగా దగ్ధం కావడంతో అక్కడున్నవారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మద్యం సేవించి అక్కడ బీరు బాటిళ్లు వదిలి వెళ్ళడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు పంట దగ్ధం చేసిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రైతు కుటుంబానికి ఎస్సై రవీందర్, భరోసా ఇచ్చారు.......... రైతుకు అండగా... సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సప పండరి, కీ రైతు కుటుంబీకులు తెలియజేయగా, నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్, సౌత్ ఇండియా చైర్మన్ గంప హనుమా గౌడ్, ఆదేశాల మేరకు వెళ్లి చూడగా కాలి బూడిద అయిందని గమనించి, వెంటనే కుబీర్ మండల తాసిల్దార్ అశోక్, కు కుబీర్ మండల వ్యవసాయ అధికారి కీ నిరుపేద రైతు కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి సహకరించాలని వినతీ పత్రములు అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన అధికారులు రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు తక్షణమే వ్యవసాయ భూమిలోకి వెళ్లి పంచనామ చేసి జరిగిన నష్టమును అంచన వేశారు. రైతుకు నష్ట పరిహారం అందే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అరుణ రెడ్డి, రైతులు దశరథ్, ముచ్చిండ్ల దిగంబర్ పలువురు గ్రామస్తులు ఉన్నారు

# పాత కక్షలతో మహిళపై కత్తితో దాడి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రానికి చెందిన గడ్డం ఎల్లన్న, పాత కక్షలను మనసులో పెట్టుకొని గురువారం మధ్యాహ్నా ఎవరు లేని సమయంలో అదే గ్రామానికి చెందిన గడ్డం దేవకి, అనే మహిళను చంపాలనే ఉద్దేశంతో చాకుతో ఆమె కడుపులో పొడవడంతో గాయాలతో ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నట్లు ఆమె భర్త గడ్డం పోశెట్టి, నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్, యందు భార్యపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు ఇవ్వగా ఎస్సై సాయికిరణ్, కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# ఆధార్ సెంటర్ పర్యవేక్షణ



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాష్ట్ర యు.ఐ.డి.ఎ.ఐ ఆఫిస్ హైదరాబాద్ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర ఈరోజు ఆదిలాబాద్ లో గల కలెక్టరేట్ లోని ఆధార్ సెంటర్ మరియు ఈ సేవా ఆధార్ సెంటర్ ని తనిఖీ చేసి ఆధర్ ఎన్రోల్మెంట్ కి గల డీటెయిల్స్ మరియు రికార్డ్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఇట్టి తనిఖీ లో ఈ.డి.యం. రవి బండివార్ ,మీ సేవ ఫ్రాంచైజీ ఓనర్ తన్వీర్,జోగు సాగర్, స్వాగత,దయాకర్,శేషగిరి ఉన్నారు.

## బిజెపి ఎంపీ ఎమ్మెల్యే ఉన్నప్పటికిని ఢిల్లీ నుండి ఆదిలాబాద్ ఆలయాల నిర్మాణాలకు ఎందుకు ఇవ్వలేకపోతున్నారనీ మాజీ మంత్రి జోగు రామన్న ప్రశ్నించారు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో 20 కోట్ల రూపాయలతో పలు ఆలయాల నిర్మాణాలను చేపట్టి ఆధ్యాత్మికతతో పాటు ఆలయాల ప్రతిష్ట పై ఆదిలాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవాలయాల సందర్శన కార్యక్రమాన్ని చేపట్టినారు. మాజీ మంత్రి జోగు రామన్న ఆలయాలను సందర్శిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించరు. పిట్టల వాడ శంకర్ గుట్ట, బీరప్ప, మహంకాళి టెంపుల్, యాపాల్ గూడ,రామ్ మందిర్, లాండా సంగి మార్కండేయ ఆలయాలను సందర్శించారు. నేటికీ ఆలయాల నిర్మాణాలు గత ప్రభుత్వ నిధులతోనే నేటికీ ఆలయాల నిర్మాణాలు కొనసాగుతూ కొనసాగుతున్న అన్నారు .. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల కొరతతో నిలిచిపోయిన ఆలయాల నిర్మాణాలను పూర్తిచేసే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

## అదిలాబాద్ జిల్లా యాపల్ గూడ ప్రాథమిక పాఠశాలలో బాల వికాస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి శుద్దీకరణ ప్లాంట్, గ్రంథాలయాన్ని ప్రారంభించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.













అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గురువారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా యాపల్ గూడా ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నీటి శుద్దీకరణ, చిన్నారుల కొరకు గ్రంథాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతూ యపల్ గూడా ప్రాథమిక పాఠశాల జిల్లాలో బెస్ట్ పాఠశాల అని అభినందించారు. పాఠశాలలో అన్ని మౌళిక వసతుల కల్పనలో, , విద్యార్థుల ప్రతిభాపాటవాల లో ముందుందని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో రెండు కార్యక్రమాలు ప్రారంభించుకొవడం జరిగిందనీ, ఒకటి బాలవికాస్ ఆద్వర్యంలో నీటి శుద్దీకరణ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నామని దీనితో మంచినీటి సౌకర్యానికి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని మంచి ప్రతిభా పాటవాలు కనబరిచేందుకు గ్రంథాలయం , రీడింగ్ రూంను ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులే కాకుండా తల్లిదండ్రులు కూడా గ్రంథాలయం లో ఉన్న బుక్స్ ఉపయోగించుకోవాలని చదవడం లో కొలమానం అంటూ ఏమీలేదని అది ఒక నిరంతర ప్రక్రియ అన్నారు. విద్యాశాఖ కమీషన్ ఛైర్మెన్ ఈ పాఠశాలను సందర్శించి తెలంగాణా లోనే బెస్ట్ పాఠశాల అని అభినందించారని గుర్తు చేశారు . విద్యార్థులు ఇంగ్లీష్, తెలుగు బాగా మాట్లాడుతున్నారని ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రుల పాత్ర చాలా ఉందని, ఈ పాఠశాలకు 13 గ్రామాల నుండి విద్యార్థులు వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి ప్రణీత, ప్రధానోపాధ్యాయులు తురాటి గంగన్న, meo నర్సయ్య, సుజిత్ ఖాన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఛైర్మెన్ పార్వతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## పంచాయితీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



సమావేశం హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీ ఎన్నికల నిర్వహణ, ఆర్ ఓ, ఏ ఆర్వి ఓ ల విధులు తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ లు ఎన్నికల నిర్వహణ, విధుల నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న పంచాయతీ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం మొదలుకొని, ఎన్నికల లెక్కింపు వరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అన్ని రకాల ఫారములను జాగ్రత్తగా పూరించాలన్నారు. రోజువారిగా ఎన్ని నామినేషన్ల వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డు నందు అందుబాటులో ఉంచాలన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అనర్హమైన నామినేషన్లను తొలగించాలన్నారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లను దాఖలు చేయవచ్చును అన్నారు. నామినేషన్ల చివరి రోజు నాటికి ఏదేని ఒక నామినేషన్ కు మాత్రమే కట్టుబడి ఉండాలన్నారు. ఒకవేళ నామినేషన్లు తిరస్కరణకు గురైతే సదరు వ్యక్తికి తిరస్కరణ పై అపీలు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించాలన్నారు. ఎన్నికలకు 44 గంటల ముందు నుంచి ప్రచారానికి అనుమతి ఉండదన్నారు. ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ తనిఖీ, సీల్ వేయుట, తదితర ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. ఓటర్లు తమ వెంట ప్రభుత్వంచే గుర్తించబడిన ఏదేని ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలని, గుర్తింపు కార్డు యొక్క చివరి 4 అంకెలు సంబంధిత ఫారంలో నమోదు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో చెల్లుబాటు కానీ ఓట్ల గుర్తింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, డిపిఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ లు, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పరీక్షల సన్నద్ధతపై ఎమ్మెల్యే పరిశీలన...ఆకస్మికంగా వసతిగృహం తనిఖీ





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : పదో తరగతి పరీక్షల కోసం విద్యార్థుల సన్నద్ధత ను ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరిశీలించారు ఆదిలాబాద్ పట్టణంలోని బీసీ వసతి గృహాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడారు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు పదో తరగతి ప్రిపరేషన్ లో సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు వసతి గృహంలో భోజనం ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు

# మోడీ- ట్రంప్ కౌగిలింతలు భారత్ ప్రతిష్టను పెంచవు



## కౌగిలింతల కలయిక

అమృత్ తెలంగాణ గ్రీన్‌లాండ్ ఆక్రమణ, గాజా ఆక్రమణ వంటి విషయాలపై భారత్ నోరు మెదపకపోవటం ప్రపంచ రాజకీయాల్లో భారత్ స్థానాన్ని మసకబారుస్తున్నాయి. ఈ వారం ప్రధాని మోడీ వాషింగ్టన్ పరిగెత్తడాన్ని రెండు కోణాల్లో చూడాలి. అధ్యక్షుడు ట్రంప్ నుండి ఆహ్వానం అందుకున్న తొలి ముగ్గురు దేశాధినేతల్లో మోడీ కూడా ఒకరని మనం తృప్తిపడటం ఒకటి. ఈ వాదన ఢిల్లీ పత్రికల్లో ప్రముఖంగా వస్తుంది. ఈ ఆహ్వానం కేవలం భారత్ అమెరికాల మధ్య ఉన్న దౌత్యసంబంధాలకు నిదర్శనం మాత్రమే కాదని మోడీ, ట్రంప్‌ల మధ్య ఉన్న పర్సనల్ కెమిస్ట్రీకి చిహ్నమని వ్యాఖ్యానిస్తారు. ఒకేగూటిపక్షులనీ, భారత్ అమెరికాకు ముఖ్యమైనదీ, అమెరికా భారత్‌కు ముఖ్యమైనదన్న వాదనలు కూడా వినిపిస్తాయి. సమ ఉజ్జీలు అన్న వాదనను ప్రశ్నించేది రెండో కోణం. ట్రంప్ మరెవ్వరినీ తనకు సమ ఉజ్జీ అని అంగీకరించరు. నిజానికి ట్రంప్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అమెరికా పర్యటించిన రెండు దేశాల నేతలూ అంతర్జాతీయ వ్యూహంలో అమెరికాకు జూనియర్ భాగస్వాములే. ఒకరు ఇజ్రాయెల్ అధ్యక్షులు, మరొకరు జపాన్ ప్రధాని. అమెరికా ప్రత్యక్ష సహకారం వల్లనే ఇజ్రాయెల్ ఇరుగుపొరుగు దేశాలతో చేస్తున్న యుద్ధాల్లో బతికి బట్టకట్టగలిగింది. గెలిచిన దేశాలను ప్రపంచంలోని అతి పెద్ద రియల్ ఎస్టేట్ డీలర్‌కు అమ్మటానికి ఈ పర్యటనను ఉపయోగించుకున్నారు.

ఇక జపాన్ ప్రధాని. ట్రంప్‌తో ఫోటో దిగితే దేశీయ రాజకీయాల్లో తనకు నాలుగుమార్కులు పడతాయని ఆశగా ఎదురు చూస్తున్న నాయకుడు షిగెరు ఇషిబా. ట్రంప్ మొదటి దఫా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తలుపుతట్టిన జపాన్ ప్రధాని షింజో ఆబెకు ఇషియా పాలిపోయిన ప్రతిబింబమే. ట్రంప్‌తో జపాన్‌కు కలిగే ప్రయోజనం ఏమిటన్న విషయంలో కనీసం షింజో ఆబెకు కొన్ని ప్రశ్నలన్నా ఉన్నాయి. ఇప్పట్లో ఆయన పదవికి వచ్చిన ముప్పేమీ లేదు. చైనా ప్రీమియర్ షీ జిన్‌పింగ్‌కు తొలి ఆహ్వానం పంపుతాడేమో అన్న ఆందోళనతో బిక్కచచ్చి ఉన్నాడు ఇషిబా. చైనా కోసం జపాన్‌ను అమెరికా పసిఫిక్ సముద్రంలో ముంచుతాడా, అమెరికా, చైనాల జోడి తూర్పు తీరంలో జపాన్ పలుకుబడిని కట్టడి చేస్తుందా వంటి భయాలున్నాయి ఇషిబాకు.

స్వతంత్ర శక్తిగా భారత్

అమెరికాతో గోక్కుంటే తమకు జరిగే నష్టమేమిటో తెలిసిన దేశాలు జపాన్, ఇజ్రాయెల్. భారతదేశం విశ్వబంధు అని చెప్తారు. ఈ రెండు దేశాల రక్షణ వ్యవస్థలు అమెరికాపైనే పూర్తిగా ఆధారపడి ఉంటాయి. అందువల్లనే ఈ రెండు దేశాలూ అమెరికాకు జూనియర్ భాగస్వాములుగానే వ్యవహరిస్తున్నాయి. చతుర్భుజిలో ఆస్ట్రేలియా, జపాన్‌లు అమెరికాకు జూనియర్ భాగస్వాములుగానే ఉన్నాయి. ఈ కూటమిలో భారతదేశం ఒక్కటే తనదైన ఆలోచన, వ్యవహారశైలి కలిగి ఉన్న దేశం. భారతదేశం విశ్వబంధు అని చెప్తారు. ఏమి ఆలోచించినా, ఏమి చేసినా దేశవాళీ శైలిలోనే చేస్తుంది. ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునే ప్రయత్నంలో ఒకటి రెండుసార్లు ఇతర దేశాల సహకారాన్ని తీసుకున్నా స్థూలంగా వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని పాటిస్తుంది. ఇజ్రాయెల్‌ను ఏర్పాటుచేసినట్లు పశ్చిమ దేశాలు భారతదేశాన్ని ఏర్పాటు చేయలేదు. తనదైన నాగరికత కలిగిన దేశం. దీర్ఘకాలం వలసపాలన కింద నలిగిన దేశం. వలసపాలనకు వ్యతిరేకంగా భారతదేశం సాగించిన మహోన్నత పోరాటం సామ్రాజ్యవాద, వలసవాద వ్యతిరేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చింది. దక్షిణార్ధగోళంలో మనదేశమే నాయకురాలు. మన గొప్పతనం గురించి పక్కనపెడితే మనకున్న పరిమితులు, బలహీనతలు మనకున్నాయి. ట్రంప్ లాంటి నియంతృత్వ పోకడలున్న వ్యక్తితో వ్యవహరించేటప్పుడు ఎందుకు ఆందోళనకు గురవుతోంది? అమెరికాతో నిలకడైన సంబంధాలు కోరుకోవడానికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. చైనా ఎదుగుదల నేపథ్యంలో ఆసియా ఖండంలో బలాబలాలు విషయంలో తనదంటూ పాత్ర పోషించాలన్న కాంక్ష భారతదేశానికి ఉంది. ఈ విషయంలో భారత్ అమెరికా దోస్తీ చైనాతో వ్యవహరించేటప్పుడు ఉపయోగపడుతుంది. అయితే ఇది ఉభయులకూ ప్రయోజనం కలిగించే అంశమే. ట్రంప్ చైనా ప్రీమియర్ షీ జిన్పింగ్‌కు కాల్ చేసిమాట్లాడినందువలన మనం మరీ అంత కంగారు పడిపోయి హైరానా చెందాల్సిన అవసరంలేదు. అది కూడా అందరికీ కనిపించేలాగా. ఈ రెండు నెలల్లో భారతదేశం వ్యవహరించిన తీరు గురించి రానున్న పాకేతిళ్లపాటూ అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చిస్తూనే ఉంటారు. వాషింగ్టన్ కేంద్రంగా పని చేసే పీటర్సన్ ఇనిస్టిట్యూట్‌లోపని చేసే ఫ్రెడ్ బెర్గ్‌స్టన్ ప్రపంచం మొత్తం అమెరికా, చైనాల చెప్పుచేతల్లో ఉండాల్సి వస్తుందని అంచనావేశారు. ఈ కూటమికి కిమెరా అని పేరుకూడా పెట్టారు. ఇంకా చెప్పాలంటే ఆ పరిస్థితులే వచ్చి అమెరికా చైనాలు మొత్తం ప్రపంచాన్ని చెరిసగం పంచుకుని ఏలాలనుకుంటే ఆపే శక్తి భారత్‌కు లేదన్న వాస్తవాన్ని మనం ఒప్పుకోవాలి. ఇప్పుడున్న ప్రపంచ శక్తుల పొందికతో జాగ్రత్తగా వ్యవహరించటంలోనే భారత్ ప్రయోజనాలు దాగి ఉన్నాయి.



**అమృత్ తెలంగాణ బ్యూరో సీనియర్ రిపోర్టర్ కేఎల్ రాములు,**

మనమేదో కొత్త అంతర్జాతీయ బలాబలాలను నిర్మించాలనుకోవటం సాహసమే అవుతుంది. అమెరికా చైనాల మధ్య ఉన్న వివాదాలు, సయోధ్యలను భారతదేశం తనదైన సామర్ధ్యంతో ఎదుర్కోవాలి. ఈ పరిస్థితుల్లో అమెరికా మనకు మిత్రదేశమే అని చెప్పుకునే ప్రయత్నంలో హడావుడిగా అమెరికా పరిగెత్తడటం, దానికోసం ఆందోళన చెందటం అవసరంలేని వ్యవహారం.

అంతర్జాతీయ వాణిజ్య యుద్ధాలకు తెరతీస్తున్న ట్రంప్

అంతర్జాతీయ వాణిజ్య యుద్ధాలకు తెరతీయటానికి ట్రంప్ సిద్ధం కావటం భారతదేశం ఆందోళనకు మరోకారణం. అమెరికాతో భారతదేశానికి ఉన్న వాణిజ్యం వలన మన వాణిజ్యలోటు భారీఎత్తున పెరిగే ప్రమాదం ఏమీ లేదు. వాణిజ్యోత్పత్తులపై దిగుమతి సుంకాలు విధించినా మన దేశం నుండి అమెరికాకు ఎగుమతవుతున్న సేవారంగంపై అమెరికా ఆధారపడకతప్పదు. సేవారంగ వాణిజ్యం విషయంలో రెండు దేశాలకూ సమానపాత్ర ఉంటుంది. ఒకరికొకరు కావాల్సిందే. అమెరికాలో కూడా భారతదేశానికి చెప్పుకోదగ్గ స్థాయిలో లాబీంగ్ శక్తి ఉంది. ట్రంప్ చుట్టూ ఉన్న సహస్రకోటీశ్వరులే భారతదేశపు సాంకేతిక సామర్ధ్యంతో ప్రయోజనం పొందుతున్నారు.

అమెరికా గురించి మాట్లాడుకునేటప్పుడు భారతీయులకు వీసాలు, సాంకేతికపరిజ్ఞానం బదిలీ కీలకమైన అంశాలుగా ఉంటాయి. ఇది కూడా ఇద్దరికీ ప్రయోజనం కలిగించేదే. ఒక్క భారతదేశానికే కాదు. అందువల్ల వీసాల సంఖ్య పెంచటానికో, సాంకేతిక పరిజ్ఞానం సంపాదించటానికో శ్వేతసౌధం ముందు పడిగాపులుగాయాల్సిన అవసరం లేదు. ప్రచ్ఛన్నయుద్ధం తారాస్థాయిలో ఉండి ముఖాముఖీ చూసుకునే పరిస్థితి కూడా లేనప్పుడు సైతం భారతీయులకు వీసాలు వచ్చాయి. అమెరికా పారిశ్రామిక రంగానికి కావల్సిన మేధోసంపదను తరలించుకుపోవడానికి వెనకాడలేదు.

గత నాలుగు దశాబ్దాల్లో లక్షలాదిమంది భారతీయులు కావాలనే అమెరికా వెళ్లారు. వాళ్లకోసం ఏ ప్రభుత్వమూ ప్రత్యేకంగా బేరసారాలాడలేదు. మరోవైపున అమెరికాకు అనుంగు మిత్రుడుగా ఉన్న మోడీ ప్రభుత్వం అక్రమంగా ప్రవేశించారన్న పేరుతో బారతీయులకు బేడీలు వేసి తరలించటాన్ని అడ్డుకోలేదు. కనీసం నిరసన కూడా వ్యక్తం చేయలేదు. భారతీయులకు జరిగిన అవమానానికి నిరసన వ్యక్తం చేస్తే మిన్ను విరిగి మీదపడేదేమీ లేదు. దౌత్య పరిస్థితులు మెరుగుపడ్డ తర్వాత అమెరికా పర్యటనకు వస్తామని వాయిదా వేసుకుంటే దేశప్రతిష్ట మరింత పెరిగేది. అమెరికాలో పరిస్థితులు నిలకడ స్థితికి వచ్చేవరకూ ప్రధాని తన పర్యటనను వాయిదా వేసుకున్నా వచ్చే నష్టం ఏమీలేదు. ప్రతిచిన్నదానికీ అమెరికాపైనే ఆధారపడ్డ లాటిన్ అమెరికా దేశాలు, మెక్సికో, కెనడాలు ప్రదర్శించినంత బింకాన్ని సైతం భారతదేశం ప్రదర్శించేలకపోవటం విచారించదగ్గ విషయం.

ఇంతటి వివాదాస్పద సందర్భంలో ట్రంప్‌కు ప్రేమపావురాలను పంపటం వర్ధమాన దేశాల నేతగా భారతదేశానికున్న పేరు ప్రతిష్టలను మసకబారుస్తోంది. దక్షిణాఫ్రికాలో జరుగుతున్న జి20 సమావేశాలకు హాజరుకానని, దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని గుర్తించేందుకు తాను నిరాకరిస్తున్నానని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో ప్రకటించారు. జి 20 సమావేశాలు ఏర్పాటు చేయటానికి ఊరూవాడా ఏకం చేసి మరీ ప్రచారం చేసిన కేంద్ర ప్రభుత్వం ఈ ప్రకటన పట్ల కనీసం పల్లెత్తిమాట అనలేకపోయింది. గ్రీన్‌లాండ్, గాజా లాంటి దేశాలను అమెరికా దురాక్రమణను ప్రశ్నించలేకపోవటం కూడా స్వతంత్ర దేశంగా మన దేశ ప్రతిష్టను మసకబారుస్తోంది. మన దేశం సర్వస్వతంత్రంగా వ్యవహరించగలుగుతుందన్న నమ్మకంతోనే అనేక దేశాలు ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో మనదేశానికి స్థానం దక్కాలని మద్దతు పలికారు. వలసవాదవ్యతిరేక వారసత్వాన్ని కొనసాగిస్తుందనీ, సాయుధ సైనిక కూటముల్లో చేరకుండా తటస్థంగా ఉంటుందనీ నమ్మాయి. నెతన్యాహూ లాంటి రక్తపిపాసి తర్వాత ట్రంప్‌ను కలిసేందుకు ఉవ్విళ్లూరటం మోడీకి గానీ, దేశానికి గానీ ప్రతిష్ట పెంచే చర్య కాదు










పీఎం జన్ మన్ పై గురువారం ఉట్నూర్ ఐటిడిఎ పిఓ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సంబంధిత ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం.

# నెలవారీ నెర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఐపిఎస్.





అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ : భైంసా సబ్ డివిజన్ అదికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ సబ్ డివిజన్ నేరాల గురించి మరియు వాటి పురోగతి గురించి వివరించటం జరిగింది. కోర్ట్ డేటా మరియు మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి నూతన కంప్యూటర్లు మరియు వెబ్ కెమెరా లు పంపిణి. ఈ సందర్బంగా ఎస్పి అధికారులందరికీ పలు కీలక సూచనలు చేసారు. ముఖ్యంగా అధికారులంతా విసిబిల్ పోలీసింగ్ కి ప్రాముఖ్యత పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ సందర్శనలు , నగరంలో వార్డుల సందర్శనలు పెరగాలన్నారు. స్థానికంగా వుండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు. సబ్ డివిజన్ అదికారులు, ఇన్స్పెక్టర్లు వారి వారి పరిధిలో వుండే శాంతి భద్రతల సమస్యలను అధిగమించేందుకు యాక్షన్ ప్లాన్ కలిగి ఉండాలన్నారు. రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. వయసు మళ్ళిన, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని సంవత్సరాల పాటు సత్ప్రవర్తనతో మెదిలే వారిని గుర్తించి వారిపై గల షీట్ లను సమీక్షించి వాటిని తీసివేయాలని సూచించారు. విచారణ చాలా శాస్త్రీయ పద్దతిలో జరగాలని సూచించారు. సాక్ష్యాధారాలను పక్కాగా సేకరించాలన్నారు. కేసులు ట్రయల్స్ కి వచ్చినపుడు కేసు తీవ్రతను బట్టి అవసరమైతే సబ్ డివిజన్ అదికారులు సైతం కోర్టుకు వెళ్లి కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా వ్యవరించాలన్నారు. సీసీ కెమెరాలు నేర పరిశోధన మరియు నియంత్రణలో ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రజలకు వాటి ప్రాముక్యతను తెలిపి అన్నిచోట్ల వాటిని ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా మతపరమైన సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి కనబరచాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఆయా అధికారుల స్థాయిల్లో కృషి చేసి ప్రజల్లో పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచాలన్నారు. ఇటీవల అక్రమ గంజాయి రవాణా మరియు వాడకం పెరిగిపోతున్నందున దానిని అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి కనబరచి ఎన్ డి పి ఎస్ ఆక్ట్ ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు. డివిజన్ ల వారిగా రోడ్డు ప్రమాదాల పై సమీక్ష చేసారు. ఒకే చోట పలు ప్రమాదాలు జరిగిన చోటును హాట్ స్పాట్ గా గుర్తించి, వాటికీ గల కారణాలను తెలుసుకుని అవసరమైతే ఇతర శాఖల సమన్వయం తో సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ ల వారీగా పెండింగ్ లో వున్న కేసుల వివరాలు , అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వారెంట్లను ముఖ్యంగా భౌతిక నేరాలకు సంబందించిన వాటిని అమలయ్యేలా చూడాలన్నారు. అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం రవాణా గుర్తించి జరుగకుండా వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు. పట్టుబడిన వారిపై సంబంధిత కేసులు నమోదు చేయటమే గాక, వీలైనంత తొందరగా ఛార్జ్ షీట్లు సైతం దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. కోర్ట్ డేటా మరియు మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి నూతన కంప్యూటర్లు మరియు వెబ్ కెమెరా లు పంపిణి చేయటం జరిగింది. ప్రతి పోలీస్ స్టేషన్ కు సరిపడ అధునాతన కంప్యూటర్లు, వెబ్ కెమెరాలు పోలీస్ స్టేషన్ అధికారులకు పంపిణీ చేయటం జరిగిందిలి ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఎస్పి తో పాటు అవినాష్ కుమార్ ఐపిఎస్, ఏ.ఎస్పి భైంసా , రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఎస్పి నిర్మల్, ఇన్స్పెక్టర్ లు నైలు, గోపీనాథ్, ప్రేమ్ కుమార్, మల్లేష్, మరియు భైంసా సబ్ డివిజన్ పోలీసే స్టేషన్ ఎస్ఐ లు, జిల్లా ముఖ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మేడారంలో సమ్మక్క సారలమ్మలకు మంత్రి సీతక్క, ఆత్రం సుగుణక్క పూజలు



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఉట్నూర్: ములుగు జిల్లాలోని మేడారంలో సమ్మక్క,సారక్క మినీ జాతర రెండవ రోజు ఘనంగా కొనసాగుతుంది. గురువారం ఉదయం మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ ఆత్రం సుగుణక్క వనదేవతల గద్దెల వద్దకు వెళ్లి ఆదివాసీ సాంప్రదయం ప్రకారం పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివాసీల ఆరాధ్య దైవం సమ్మక్క సారాలమ్మను మంత్రి సీతక్క, ములుగు డీసీసీ అధ్యక్షుడు అశోక్ లతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా ఉందని, పాడి పంటలు సమృద్ధిగా పండి, ప్రజలంతా సుఖసంతోషాలుగా ఉండాలని ప్రార్థించినట్లు సుగుణక్క పేర్కొన్నారు. సమ్మక్క సారక్క పెద్ద జాతరకు ప్రతిసారి వచ్చి మొక్కులు చెల్లించుకుంటానని, మినీ జాతరకు మాత్రం ఇదే మొదటిసారి వచ్చానని తెలిపారు. మినీ జాతర కూడా పెద్ద జాతరను తలపించేలా ఉందని, భక్తులు తండోపతండాలుగా వస్తున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటిస్తూ వనదేవతలను దర్శించుకుని తిరుగు ప్రయాణం కావాలని సూచించారు. ఆత్రం సుగుణక్క క్యాంపు కార్యాలయం, ఉట్నూర్











ఉట్నూర్ ఐటిడిఎ ఆద్వర్యం లో గురువారం ఓల్డ్ కోర్ట్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన శానిటరీ నాప్కిన్స్ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

న్యూఢిల్లీ: అమృత్ తెలంగాణ: మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఈ నెల 9న ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేసిన నాలుగు రోజులకు ఈ పరిణామం సంభవించింది. మణిపూర్ అసెంబ్లీని సస్పెండ్ చేస్తున్నట్టు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఆ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగే పరిస్థితులు కనిపించడం లేదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభిప్రాయపడ్డారని ఆ నోటిఫికేషన్ పేర్కొంది. అందువల్ల రాజ్యాంగంలోని 356వ అధికరణ కింద సంక్రమించిన అధికారాలు, అలాగే తనకు గల ఇతర అన్ని అధికారాలను వినియోగించుకుంటూ మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని విధులను, అలాగే గవర్నర్‌కు గల అధికారాలను అన్నింటినీ రాష్ట్రపతి స్వీకరిస్తున్నట్టు ఆ నోటిఫికేషన్ పేర్కొంది. బీరెన్ సింగ్‌కు వారసుడిని కనుగొనడానికి ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.

గత ఆదివారం బీరెన్ సింగ్ గవర్నర్ అజరు కుమార్ భల్లాను కలిసి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం కొత్త ముఖ్యమంత్రి పేరును ఖరారు చేయడానికి బీజేపీ బిజెపి నాయకుల వరుస సమావేశాలు ప్రారంభ మయ్యాయి. మణిపూర్ ఇన్‌చార్జి సంబిత్ పాత్రా సీనియర్ బీజేపీ నాయకులతో టచ్‌లో ఉన్నారు. అయితే బీజేపీ పగ్గాలు చేపడితే పరిస్థితులు మరింతగా చేజారే ప్రమాదం ఉందని అధిష్టానం గుర్తించినట్టు తెలుస్తోంది. దీంతో సరిగ్గా మోడీ అమెరికా పర్యటనలో ఉండగా మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు.

మెయితి, కుకి వర్గాల మధ్య గత రెండేళ్ళుగా సాగుతున్న హింసాకాండ కారణంగా మణిపూర్‌లో శాంతి భద్రతలు దిగజారాయి. అయినా పధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ వెళ్ళడానికి ఇష్టపడలేదు. ఈ రెండేండ్లలో అనేకసార్లు విదేశాలకు పయనమయ్యారు కానీ బిజెపి పాలనలో రగులుతున్న మణిపూర్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. కనీసం తమని ఓదార్చే ప్రయత్నం చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తూనే ఉన్నారు.

రాజకీయ ఒత్తిడితోనే

రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) ప్రకారం రాష్ట్ర శాసనసభలు చివరిసారిగా సమావేశమైన ఆరు నెలల్లోపు సమావేశమవ్వాలి. మణిపూర్‌లో చివరి అసెంబ్లీ సమావేశం 2024 ఆగస్టు 12న జరిగింది. కానీ బుధవారంతో అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి గడువు ముగిసింది.

వాస్తవానికి ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో సోమవారం ప్రారంభం కావాల్సిన బడ్జెట్ సమావేశాన్ని గవర్నర్ అజరు భల్లా ఆదివారం నిలిపివేశారు. తన ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని, కీలకమైన బల పరీక్షను ఎదుర్కొనేందుకు కేవలం ఒక రోజు ముందుగా బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. ఇలాంటి మరెన్నో కారణాలతో బీరెన్ సీఎం పదవికి రాజీనామా చేయక తప్పలేదు.




2023 మే లో మణిపూర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన నేపథ్యంలో స్వపక్షంతో పాటు సంకీర్ణంలోని భాగస్వామ్యపార్టీలు కూడా ఆయనను తొలగించాలని నిరంతరంగా డిమాండ్ చేశాయి. ప్రతిపక్షం నుంచి పెరుగుతున్న ఒత్తిడి మధ్య ఆయన రాజీనామా చేశారు.

బీజేపీని కాపాడేందుకే

అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి ముందుగానే ముఖ్యమంత్రి రాజీనామా చేయడమంటే రాష్ట్ర ప్రజలను కాపాడటానికి కాదని, బీజేపీని కాపాడటానికేనని కాంగ్రెస్ విమర్శించింది. రాష్ట్రపతి పాలన విధించాలన్న నిర్ణయం చాలా ఆలస్యంగా తీసుకున్నారని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. కాగా, ఈశాన్య రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడానికి బిజెపి వద్ద ఎటువంటి ప్రణాళిక లేదని లోక్‌సభలో కాంగ్రెస్ ఉప నాయకుడు గౌరవ్ గొగోరు విమర్శించారు.

మణిపూర్ హింసలో సీఎం పాత్ర?

మణిపూర్ హింసలో తన పాత్రకు సంబంధించి లీక్ అయిన ఆడియో క్లిప్‌లపై దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించిన కొన్ని రోజుల తర్వాత బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. మీడియా నివేదికల ప్రకారం, ఆడియో క్లిప్‌లో, మణిపూర్‌లో హింస రగులుతున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయుధాలు , మందుగుండు సామాగ్రిని దోచుకోవడానికి మెయితీ గ్రూపులకు అనుమతి ఉందని బీరెన్ సింగ్ సూచించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో సుప్రీంకోర్టు సీల్డ్ ఫోరెన్సిక్ నివేదికను కోరింది. ఆ తర్వాత తలెత్తిన రాజకీయ ఒత్తిళ్ళు, కాంగ్రెస్ తెచ్చిన అవిశ్వాస తీర్మానం పరిస్థితులను మరింత తీవ్రతరం చేశాయి. దాంతో రాష్ట్రపతి పాలన విధించక తప్పని పరిస్థితి ఏర్పడింది.

# మిర్చి కనీస మద్దతు ధర రూ.25 వేలివ్వాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మిర్చికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.25వేలు ఇవ్వాలని తెలంగాణ రైతుసంఘం కోరింది. ఆ ధరను వ్యాపారులు రూ.12వేలకు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని పేర్కొంది. ఫలితంగా ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఈమేరకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి. సాగర్ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా ఒత్తిడి చేయాలని కోరారు. అంతర్జాతీయంగా ఎగుమతి లేదంటూ వ్యాపారులు ప్రచారం చేస్తూ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు. వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుంచి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెండింతలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరపపంట క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.15వేలు ఇస్తామని ప్రకటించారనీ, తాజాగా వ్యవసాయ ఖర్చులు పెరగడం వల్ల కనీస మద్దతు ధరను రూ.25వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.


# కార్పొరేట్ల దురాశ, అసమానతలపై కేరళ ప్రజల విజయం

తిరువనంతపురం:అమృత్ తెలంగాణ: కేరళలో ప్రైవేటు ఆస్పత్రులు వరుసగా మూతపడుతున్నాయని, 2011 నుంచి ఇప్పటివరకు 99 ఆస్పత్రులను మూసివేశారని న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10న తన వార్తా కథనంలో పేర్కొంది. కేరళ ప్రైవేట్ ఆస్పత్రుల సమాఖ్య (కేపీహెచ్ఎ) అందచేసిన డేటాను ఈ సందర్భంగా ఉటంకించింది. వాస్తవానికి ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండొచ్చునని కూడా భావిస్తున్నారు. అయితే ఈ సమాచారం వినగానే కేరళలో ప్రైవేటు ఆరోగ్య సంరక్షర రంగం సంక్షోభంలో వుందని, కుప్పకూలిపోతోందని భావించడం సరికాదు. దీని వెనుక వున్న వాస్తవికతను అర్థం చేసుకోవాల్సి వుంది. ప్రైవేటు రంగంలో సంక్షోభంలో వుందనడమంటే వాస్తవాలను వక్రీకరించడమే కాగలదు. వాస్తవానికి ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ మరింత పటిష్టంగా తయారవుతుండడమే అసలు కారణంగా వుంది. రోజురోజుకు బలోపేతమవుతున్న ప్రభుత్వ ఆరోగ్య రంగంతో పోటీ పడలేక ప్రైవేటు రంగం కుదేలవుతోంది. అత్యంత తక్కువ వ్యయంతోనే అత్యంత నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందడం, ఎలాంటి దోపిడీ వ్యవస్థ లేకపోవడం, పెట్టుబడిదారీ విధానంలో వుండే మోనపూరిత విధానాలు లేకపోవడం కారణాలుగా వున్నాయి. ఇటీవలి సంవత్సరాల్లో కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ అద్భుతమైన రీతిలో ముందుకు దూసుకుపోతోంది. ప్రాణాధారమైన మందులు, అత్యంత కీలకమైన వైద్య సేవలు, చికిత్సలు మరింతమందికి అందుబాటులోకి వచ్చాయి. ఆక్సిజన్ విషయంలో స్వావలంబన సాధించే దిశగా ముందడుగు పడడం పేర్కొనదగ్గ విజయాల్లో ఒకటిగా వుంది. 2,095.63 మెట్రిక్ టన్నుల ద్రవ్య ఆక్సిజన్ నిల్వ సామర్ధ్యంగా వుంది. దీంతో సకాలంలో, సమర్ధవంతమైన చికిత్స రోగులకు అందుతోంది. అలాగే కొత్తగా 709 కుటుంబ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు




చేయడం ద్వారా ప్రాధమిక ఆరోగ్య సంరక్షణంలో కూడా గణనీయమైన విజయం సాధించింది. మొత్తంగా 885 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో 709 కేంద్రాలను అభివృద్ధిపరిచారు. కీలకమైన ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో వచ్చేలా చర్యలు తీసుకున్నారు. గత మూడున్నరేళ్ళలో 25.17లక్షల మంది ప్రజలు లబ్ది పొందారు. ఇక మౌలిక వసతులకు వస్తే, ఆరోగ్య సంరక్షణా నెట్‌వర్క్‌ను బాగా విస్తరించింది. 5,415 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు పనిచేస్తున్నాయి. 380 పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయి. న్యూరో కేథ్ ల్యాబ్‌తో సమగ్రమైన రీతిలో స్ట్రోక్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా తిరువనంతపురంలోని మెడికల్ కాలేజీ దేశంలోనే మొదటి కాలేజీగా గుర్తింపు పొంది జాతీయ బెంచ్‌మార్క్‌ను సృష్టించింది. ఇక కేన్సర్ విషయంలో కూడా ప్రైవేటు ఆస్పత్రులతో పోల్చుకుంటే కేరళ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం మెరుగైన రీతిలో అందుతోంది. ఆదిలోనే వ్యాధిని గుర్తించేలా చర్యలు తీసుకోవడం, తర్వాత రోగులకు అందే సంరక్షణ వంటి విషయాల్లో ప్రభుత్వం బాగా దృష్టి సారించింది. దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లా, తాలుకా కేంద్రాల్లో వివిధ కేన్సర్ల నిర్ధారణా కేంద్రాలను నెలకొల్పింది. దేశంలో ప్రభుత్వ రంగంలోనే మొదటిసారిగా, కేన్సర్‌కు రోబొటిక్ సర్జరీని రీజనల్ కేన్సర్ సెంటర్ (ఆర్‌సిసి), మలబార్ కేన్సర్ సెంటర్ (ఎంసిసి)ల్లో ప్రవేశపెట్టారు. కేరళ మౌలిక వసతుల పెట్టుబడుల నిధి నుండి అందిన రూ.562.25కోట్ల నిధులతో ఎంసిసి కేన్సర్ పరిశోధనలో పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థగా ఎదిగింది. అరుదైన వ్యాధుల పరిష్కారంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. దీనికి తోడు, తిరువనంతపురం జనరల్ ఆస్పత్రిలో అడ్వాన్స్‌డ్ ఎఐ నిర్దేశిత సాంకేతిక పరిజ్ఞానమైన జి-గెయిటర్‌ను నెలకొల్పడం ద్వారా దేశంలో మొదటి జిల్లా స్థాయి ఆస్పత్రిగా మారింది. సాధారంగా కార్పొరేట్ ప్రైవేటు ఆస్పత్రుల్లోనే దొరికే ఇటువంటి అత్యాధునికి వైద్య సేవలను సాధారణ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా పొందగలగడం ప్రభుత్వం సాధించిన మరో ఘనత. ప్రైవేటు రంగం కుప్పకూలుతోందంటే అదేమీ విచారకరమైన విషయంగా చూడరాదు, దాన్ని ప్రజల విజయంగా భావించాలి. కేవలం లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తే ప్రైవేటు ఆస్పత్రులు సాధారణంగా సామాన్యులు, సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజల అవసరాల పట్ల చిన్నచూపు చూస్తాయి. ఆరోగ్య సంరక్షణను కూడా ఒక లాభం సంపాదించే వస్తువుగా చూడడమే వారి లోపం. అటువంటి నేపథ్యంలో కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ ఆధిపత్యం వహించే స్థాయికి చేరడమంటే సమాన అవకాశాలు కలిగిన సమాజం దిశగా ఒక అడుగు ముందుకేసినట్లే. ప్రైవేటు ఆరోగ్య సంరక్షణ రంగం వైఫల్యమంటే కేవలం ఆర్థిక అసమర్ధత మాత్రమే కాదు, పెట్టుబడిదారీవాదం నైతికంగా, రాజకీయంగా కూడా విఫలమవడం కూడా ఒక లక్షణమే. ప్రభుత్వ రంగాన్ని విస్తరించడం ద్వారా, అందులో పెట్టుబడులు మరింతగా పెట్టడం ద్వారా మరిన్ని మంచి ఫలితాలు రాబట్టవచ్చని కేరళ ప్రభుత్వం నిరూపించింది.

# పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖెల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుం దనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

# కన్నప్పకు ప్రభాస్ షాకింగ్ రెమ్యూనరేషన్!


ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా రూపొందుతున్న సినిమా కన్నప్ప. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రభాస్ ఓ కీలక పాత్ర లో నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నప్పలో ప్రభాస్ పాత్ర చాలా కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ప్రభాస్ నటిస్తున్నాడన్న వార్త బయటకు రాగానే కన్నప్పపై ఉన్నట్టుండి ఒక్కసారిగా హైప్ భారీగా పెరిగింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రివీల్ చేశారు. దీంతో కన్నప్పలో కీలక పాత్ర చేస్తున్న ప్రభాస్ రెమ్యూనరేషన్ ఎంత అని తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. మామూలుగా అయితే ప్రభాస్ ఒక్కో సినిమాకు రూ.100 కోట్ల నుంచి



రూ.150 కోట్ల వరకు బడ్జెట్ ను బట్టి ఛార్జ్ చేస్తుంటాడు. అది కాకుండా కొన్ని సార్లు లాభాల్లో వాటా కూడా ఇస్తుంటారు నిర్మాతలు. అంతటి డిమాండ్ ఉన్న ప్రభాస్ కన్నప్ప సినిమా కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఈ సినిమాను చేశాడట. కేవలం తమ ఫ్యామిలీతో ఉన్న అనుబంధంతోనే ప్రభాస్ ఈ సినిమాను చేశాడనే విషయాన్ని స్వయంగా మంచు విష్ణు వెల్లడించాడు. ఏప్రిల్ 25న రిలీజ్ కానున్న ఈ సినిమాకు జాతీయ స్థాయిలో ప్రభాస్ కు ఉన్న క్రేజ్ కలిసొచ్చే ఛాన్సుంది. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటూ మోహన్ లాల్ కూడా నటించగా, ఆయన కూడా కన్నప్ప సినిమాను ఎలాంటి రెమ్యూనరేషన్ లేకుండా ఫ్రీ గానే చేశాడని విష్ణు తెలిపాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమాలతో చాలా బిజీగా ఉన్నాడు. మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ తో పాటూ హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాలు చేస్తున్న ప్రభాస్ ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ సినిమానే కాకుండా కల్కి2, సలార్2 సినిమాలను కూడా పూర్తి చేయాల్సి ఉంది.

# విశ్వంభర ఇప్పట్లో వచ్చేలా లేదుగా!

సోషియో ఫాంటసీ జానర్ లో రూపొందుతున్న ఈ సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తారని ఎప్పట్నుంచో వార్తలొస్తున్నాయి. ఎంతో నమ్మకంగా చేసిన భోళా శంకర్ సినిమా డిజాస్టర్ అవడంతో ఆ తర్వాతి సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు, గ్యాప్ తీసుకుని మరీ మెగాస్టార్ చిరంజీవి తన తర్వాతి సినిమాను బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో చేయడానికి నిర్ణయం తీసుకున్నాడు. విశ్వంభర అనే టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తుంది. వాస్తవానికి ఈ సినిమాను సంక్రాంతికే రిలీజ్ చేద్దామనుకున్నారు. కానీ సినిమా షూటింగ్ పూర్తి అవకపోవడం, రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ ను సంక్రాంతికి రిలీజ్ చేయాలని నిర్మాత దిల్ రాజు కోరడంతో చిరూ తన సినిమాను పోస్ట్ పోన్ చేసుకున్నాడు. ఆ తర్వాత విశ్వంభరను సమ్మర్ కానుకగా రిలీజ్ చేద్దామనుకున్నారు. లైలా స్థానం ఎంతంటే? సోషియో ఫాంటసీ జానర్



లో రూపొందుతున్న ఈ సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తారని ఎప్పట్నుంచో వార్తలొస్తున్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితులు చూస్తుంటే విశ్వంభర రిలీజ్ ఇంకా లేటవుతుందని అంటున్నారు. సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ వర్క్స్ చాలా ఆలస్యంగా జరుగుతుండటమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. వీఎఫ్ఎక్స్ ప్రధానంగా తెరకెక్కుతున్న సినిమా కావడంతో విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో డైరెక్టర్ వశిష్ట చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడట. తను ఆశించిన అవుట్‌పుట్ వచ్చేవరకు కాంప్రమైజ్ అవడం లేదట. టీజర్ విషయంలో వచ్చిన నెగిటివిటీని దృష్టిలో పెట్టుకునే వశిష్ట ఇంత జాగ్రత్త పడుతున్నట్టు తెలుస్తోంది. దీన్ని బట్టి చూసుకుంటే విశ్వంభర మరింత ఆలస్యమవడం ఖాయమని అర్థమవుతుంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.






అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com